క్లుప్తంగా

పచ్చిరొట్టతో అధిక లాభాలు



జీలుగ పంటను పరిశీలిస్తున్న ఏఈఓ వందన

వెల్దుర్తి(తూప్రాన్): పచ్చిరొట్ట ఎరువులు వాడడం ద్వారా మంచి లాభాలు వస్తాయని ఏఈఓ వందన అన్నారు. ఈ మేరకు మండలం లోని ఆరెగూడెంలో పచ్చిరొట్ట పంట అయిన జీలుగ పంటను సందర్శించారు. ఈ సందర్భం గా జీలుగ పంటతో కలిగే లాభాలను రైతులకు వివరించారు.

రసాయనిక ఎరువుల వాడకం తగ్గించాలి

పెద్దశంకరంపేట(మెదక్): రైతులు రసాయన ఎరువుల వాడకం తగ్గించాలని మండల వ్యవ సాయ అధికారి యాదగిరి అన్నారు. శుక్ర వారం పెద్దశంకరంపేట మండలం చీలపల్లి, బూరుగుపల్లి గ్రామాల్లో నారు మడులు పరిశీ లించారు. కార్యక్రమంలో ఏఈఓలు సుభాష్, మమత స్వాతి పాల్గొన్నారు.

ధరణి సమస్యలకు పరిష్కారం

నర్సాపూర్: వారం రోజుల్లో డివిజన్ పరిధిలో ఉన్న ధరణి సమస్యలు పరిష్కరిస్తామని ఆర్డీఓ జగదీశ్వర్‌రెడ్డి చెప్పారు. ఆయన శుక్రవారం మాట్లాడుతూ... ధరణి దరఖాస్తులను పరిష్క రించేందుకు డివిజన్ పరిధిలో స్పెషల్ డ్రైవ్ చేపడుతున్నామని వివరించారు. నర్సాపూర్ రెవెన్యూ డివిజన్ పరిధిలో 19,714 ధరణి సమ స్యలతో కూడిన దరఖాస్తులు వచ్చాయని, వాటిలో 16,430 దరఖాస్తులను ఇప్పటికే పరి ష్కరించామని చెప్పారు. మిగిలిన వాటిలో 1191 దరఖాస్తులు ఆయా మండలాల తహసీ ల్దార్ల స్థాయిలో ఉన్నాయన్నారు.

నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు

నర్సాపూర్: పట్టణంలోని ఫర్టిలైజర్, ఫెస్టిసైడ్స్, సీడ్స్ డీలర్లు నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరం గా చర్యలు తీసుకుంటామని మండల వ్యవసా యాధికారి దీపిక హెచ్చరించారు. ఆమె శుక్ర వారం పట్టణంలోని ఆయా దుకాణాల్లో తనిఖీ చేసి రికార్డులు పరిశీలించారు.

అసత్య ప్రచారం చేయడం విచారకరం: ఎస్‌ఐ నవత

వెల్దుర్తి(తూప్రాన్): ఫిర్యాదుదారుల నుంచి మధ్యవర్తుల ద్వారా డబ్బులు వసూలు చేస్తు న్నట్లు తనపై అసత్య ప్రచారం చేయడం విచా రకరమని ఎస్‌ఐ నవత అన్నారు. వెల్దుర్తి పోలీస్ స్టేషన్‌లో సెటిల్‌మెంట్‌ల దందా జోరుగా కొనసాగుతుందంటూ సోషల్ మీడి యాలో వచ్చిన కథనాలను ఆమె పూర్తిగా ఖం డించారు. తాను, సిబ్బంది డబ్బులు వసూలు చేస్తున్నట్లు ఎవరివద్దనైనా రుజువులు ఉంటే తన పై అధికారికి ఫిర్యాదు చేయవచ్చన్నారు. ఆరోపణలు ప్రచారం చేసే వ్యక్తులపై చట్టపర మైన చర్యలు తీసుకుంటామన్నారు.

ఆన్‌లైన్ మోసాలపై జాగ్రత్త : ఎస్‌ఐ శివానందం

తూప్రాన్: ఆన్‌లైన్ మోసాలకు పాల్పడకుండా తగిన జాగ్రత్తలు పాటించాలని ఎస్‌ఐ శివానం దం శుక్రవారం పేర్కొన్నారు. ప్రత్యేక యాప్ ద్వారా మోసాలను గుర్తించవచ్చునని యువ తకు అవగాహన కల్పించారు. ప్రజలను ఆన్ లైన్ ద్వారా కేటుగాళ్లు పలు రకాలుగా మోసా లకు పాల్పడుతున్నారు. ఈ మధ్య కాలంలో చాలా మంది తమ బ్యాంకు ఖాతాలోంచి కొం దరి డబ్బులు మాయం అవుతున్నట్లు ఫిర్యాదులు అందుతున్నట్లు ఎస్‌ఐ తెలిపారు. ఇందుకోసం ప్రతీ ఒక్కరు https://play.google.com/store/apps/details?id =com.eScanAV.certin అనే లింకును తమ ఫోన్‌లో ఇన్‌స్టాల్ చేసుకొని స్కాన్ చేసుకో వాలని సూచించారు. అప్పడు తమ ఫోన్‌లో యాంగింగ్‌కు సంబంధించిన పూర్తి వివరాలు స్పష్టమవుతాయని తెలిపారు. అప్పుడు వాటిని తొలగించడం ద్వారా ఫోన్ సురక్షితం గా ఉంటుందన్నారు.

తునికి ఎంజేపీ ప్రిన్సిపాల్‌గా హరిబాబు

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలోని తునికి ఎంజేపీ బీసీ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్‌గా హరిబాబు శుక్రవారం బాధ్యతలు చేపట్టారు.

మెదక్ పట్టణ సీఐ బాధ్యతల స్వీకరణ

మెదక్ మున్సిపాలిటీ: జిల్లా కేంద్రంలోని మెదక్ టౌన్ నూతన సీఐగా నాగరాజు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇంతకుముందు ఇక్కడ సీఐగా పనిచేసిన దిలీప్ కుమార్ బది లీపై వెళ్లడంతో ఐజీ ఆఫీస్ నుంచి సీఐగా నాగరాజు బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఈసం దర్భంగా సీఐ మాట్లాడుతూ.. శాంతి భద్రతల విషయంలో రాజీపడేది లేదని స్పష్టం చేశారు.

ఎల్‌ఓసీ అందజేత

నర్సాపూర్: పట్టణంలోని తన క్యాంపు కార్యా లయంలో కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆవుల రాజిరెడ్డి ఎల్‌ఓసీ అందజేశారు. వెల్దు ర్తి మండలం జలాల్‌పూర్‌కు చెందిన గాయత్రి వైద్య ఖర్చులకు శుక్రవారం రూ.60వేల ఎల్ ఓసీని ఆమె కుటుంబ సభ్యులకు ఆవుల రాజి రెడ్డి అందజేశారు.

నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు

- నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతారెడ్డి



శివ్వంపేట(నర్సాపూర్): ప్రజాప్రతినిధులతో నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతారెడ్డి

శివ్వంపేట(నర్సాపూర్): విధులపై నిర్లక్ష్యంగా వ్యవ హరించే వివిధ శాఖల సిబ్బంది పై శాఖ పరంగా చర్యలు తీసుకునేందుకు ఉన్నతాధికారులకు నివే దించనున్నట్లు నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతారెడ్డి అన్నారు. శుక్రవారం ఎంపీపీ హరికృష్ణ అధ్యక్షతన చివరి మండల సర్వసభ్య సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పలు గ్రామాల్లో తాగునీటి ఇబ్బందులు ఉన్నాయ ని, వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని సంబం ధిత శాఖ సిబ్బందిని ఆదేశించారు. సీజనల్ వ్యాధులు సోకకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను ప్రజలకు వివరించాల్సిన బాధ్యత సిబ్బందిపై ఉం దన్నారు. సర్వసభ్య సమావేశానికి డుమ్మా కొట్టిన ఇరిగేషన్ ఏఈ సునీత, ఆర్‌అండ్‌బీ ఏఈ మహేశ్ లకు మెమో ఇవ్వాలని చెప్పారు. ఆయా ప్రజాప్రతి నిధులు వివిధ సమస్యలపై చర్చించారు. అనం తరం ఎంపీటీసీల పదవికాలం జూలై 4తో ముగుస్తుండడంతో వారిని సన్మానించి, జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ కోఆప్షన్ మెంబర్ మన్సూర్, మండల ప్రత్యేక అధికారి నర్సయ్య, ఎంపీడీఓ నాగేశ్వర్‌గుప్తా, తహసీల్దార్ శ్రీనివాస్‌చారి, పీఆర్, ఆర్‌డబ్ల్యూఎస్, మిషన్ భగీ రథ డీఈలు రాధిక, కిషన్, ప్రవీణ్, జిల్లా గ్రం థాలయ సంస్థ మాజీ చైర్మన్ చంద్రగౌడ్, మండల కోఆప్షన్ మెంబర్ లాయక్, సిబ్బంది ఉన్నారు.

ప్రజాప్రతినిధులు, అధికారులు అభివృద్ధికి కృషి చేయాలి : ఎమ్మెల్యే సునీతారెడ్డి

కౌడిపల్లి(నర్సాపూర్): ప్రజాప్రతినిధులు, అధికా రులు కలిసి పనిచేసి అభివృద్ధి, సంక్షేమంతో మం డల అభివృద్ధికి కృషి చేయాలని ఎమ్మెల్యే సునీతా రెడ్డి అన్నారు. శుక్రవారం కౌడిపల్లి మండల సర్వ సభ్య సమావేశం ఎంపీపీ రాజునాయక్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గ్రామాల్లో ఇప్పటికే సర్పంచ్‌ల పదవి ముగియగా, ఎంపీటీసీల పదవికాలం సైతం ముగియనుందని చెప్పారు. వర్షాకాలం సందర్భం గా అధికారులు ప్రత్యేక పర్యవేక్షణ చేయాలన్నారు. డెంగీ ముప్పు పొంచిఉందని పారిశుద్ధ్యం పనులు చేపట్టాలని సూచించారు. లీకేజీలు సవరించాలని నీటి సమస్యల లేకుండా చూడాలన్నారు. విద్యుత్ సమస్య లేకుండా జాగ్రత్తపడాలని తెలిపారు. మం డల పరిషత్ కార్యాలయం, తహసీల్దార్ కార్యా లయం శిథిలావస్థకు చేరాయన్నారు. దీంతో నూతన భవనాల నిర్మాణం కోసం మంత్రికి వినతి పత్రం ఇచ్చామన్నారు. ఎంపీపీ సమావేశం భవనం మరమ్మతుల కోసం ఎస్‌డీఎఫ్ నిధులు రూ. 15లక్షలు మంజూరు చేశామన్నారు. పీఆర్ డిప్యూటీ ఈఈ అమరేశ్వర్ మాట్లాడుతూ.. బీటీరోడ్డుపై కేజీ వీల్ ట్రాక్టర్లు నడపొద్దని బీటీ రోడ్లను కాపాడుకో వాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ప్రభుత్వం బీటీరోడ్ల కోసం కోట్లరూపాయలు ఖర్చుచేస్తుందన్నారు. కేజీవీల్ ట్రాక్టర్ బీటీరోడ్డుపై నడపడం వల్ల పదేళ్లు ఉండాల్సిన రోడ్డు మూడేళ్లకే పాడైపోతుందన్నారు. దీంతో పాటు ఏఈ స్వప్న, పీఆర్ ఏఈ ప్రభాకర్, ఆర్‌డబ్ల్యూఎస్ డిప్యూటీఈఈ



కౌడిపల్లిలో ఎంపీటీసీలను సన్మానిస్తున్న నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతారెడ్డి

కిషన్, ప్రవీణ్, మండల వైద్యాధికారి ప్రవీన్ కుమార్, తహసీల్దార్ అంజనేయులు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు శశికళ, లక్ష్మీ, తదితరులు వారి శాఖల పనులను వివరించారు.

సర్పంచ్, ఎంపీటీసీలకు సన్మానం

సర్పంచ్, ఎంపీటీసీల పదవీకాలం ముగియడంతో మండల సర్వసభ్య సమావేశం అనంతరం మండ లంలోని సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, అధికారులను మండల పరిషత్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే సన్మానిం చారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ రాజునాయక్, జెడ్పీటీసీ కవిత అమర్‌సింగ్, ఎంపీడీఓ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నీటి నిల్వ లేకుండా చూసుకోవాలి

- ఎంపీడీఓ ఆనంద్

చిలప్‌చెడ్(నర్సాపూర్): ప్రతీ పౌరుడు తమ ఇంటి పరిసరాల్లో నీటి నిల్వ లేకుండా చూసుకోవాలని ఎంపీడీఓ ఆనంద్ అన్నారు. శుక్రవారం చిలప్‌చెడ్ మండల గ్రామాల్లో డ్రైడే నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఎంపీడీఓ ఆనంద్ మాట్లాడుతూ.. వర్షా కాలం ప్రారంభమైందని, ఇంట్లో ఉన్న డ్రమ్ములు, టైర్లు, పాడేసిన కొబ్బరిబొండాలు, ఖాళీ సీసాలు, పాడైన కూలర్లల్లో నీటి నిల్వ అయ్యేందుకు అవకాశం ఉంటుందని, ఆ నీటిని ఎప్పటికప్పుడు పారబోయాలన్నారు. తద్వారా దోమలు, సీజనల్ వ్యాధుల భారీన పడకుండా ఉంటారన్నారు. అదేవిధంగా మురికి కాల్వల్లో బ్లీచింగ్, మురికి గుం టల్లో అయిల్‌బాల్స్ వేయించామన్నారు. ఈ కార్య క్రమంలో ఎంపీఓ శరత్‌కుమార్, ఆయా గ్రామాల కార్యదర్శులు, ఆశవర్కర్లు పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

కొల్చారం(నర్సాపూర్): పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎంపీడీఓ లక్ష్మీనర్సింలు అన్నారు. శుక్రవారం మండలంలోని కొంగోడ్, అంసాన్ పల్లి, సంగాయిపేట గ్రామాల్లో డ్రై డే కార్యక్రమాన్ని నిర్వ హించారు. సంగాయిపేటలో ఎంపీడీఓ పారిశుద్ధ్య



చిలప్‌చెడ్‌లో నిల్వ ఉన్న నీటిని పారబోయిస్తున్న కార్యదర్శి కృష్ణ

పనులను పర్యవేక్షించడంతో పాటు వర్షాకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పిం చారు. పైపులైన్ లీకేజీలు లేకుండా చూడడం, మురికి కాల్వలు శుభ్రం చేయించడం, పిచ్చి మొక్కలు లేకుండా శుభ్రం చేయడం, మంచినీటి సరఫరా ట్యాంకుల చుట్టూ శుభ్రం చేసుకోవాలని వివరించారు. ప్రతీ 15 రోజులకు ఓ మారు దోమల నివారణకు ఫాగింగ్ చేయించడం, మురికి గుంతల్లో ఆయిల్ బాల్స్ వేయించడంపై సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, పాఠశాల ఉపాధ్యాయులు, అంగ న్వాడీ టీచర్లు, ఆశ కార్యకర్తలు, గ్రామపంచాయతీ పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొన్నారు.

ధరణి సమస్యలు పరిష్కరించాలి

- మెదక్ ఆర్డీఓ రమాదేవి

నిజాంపేట(మెదక్): కొంత కాలంలో రెవెన్యూలో జరిగిన తప్పిదాల వలన ధరణిలో పెట్టుకున్న సమ స్యలను వెంటనే పరిష్కరించాలని మెదక్ ఆర్డీఓ రమాదేవి అన్నారు. శుక్రవారం మండల కేంద్రం లోని మండల తహసీల్దార్ కార్యాలయంలో రికా ర్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ధరణిలోని సమస్యలను వెంటనే పరిష్కరించాలని మండల తహసీల్దార్ సురేష్ కుమార్‌కు సూచించారు. విద్యార్థులకు నూతనంగా కళాశాలకు, పాఠశాలలు ప్రారంభమైన తరుణంలో వారికి కుల, ఆదాయ, నివాస ధ్రువీకరణ పత్రాలు అవసరం ఉంటాయని, కావున ఆటంకం లేకుండా



తహసీల్దార్ కార్యాలయంలో రికార్డులను పరిశీలిస్తున్న ఆర్డీఓ రమాదేవి

వారికి సర్టిఫికేట్స్ తొందరగా పూర్తి చేయాలని తెలి పారు. ఈ కార్యక్రమంలో గిర్దవార్ గంగదార్ గౌడ్, సిబ్బంది రమేశ్, శ్రీకాంత్, రవి, శ్వేత పాల్గొన్నారు.

మండలాభివృద్ధికి కృషి చేశాం



ఎంపీపీని సన్మానిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు

- ఎంపీపీ నవనీత

మనోహరాబాద్(తూప్రాన్): ప్రజలు తమకు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేశామని, గ్రామాల అభివృద్ధికి పాటుపడ్డామని ఎంపీపీ నవనీత అన్నా రు. శుక్రవారం మనోహరాబాద్ మండల సర్వసభ్య సమావేశాన్ని ఎంపీపీ నవనీత అధ్యక్షతన నిర్వహిం చారు. ఈ సందర్భంగా పలు అంశాలపై చర్చిం చారు. అనంతరం చివరి సమావేశం కావడంతో వివిధ శాఖలకు చెందిన అధికారులను, ప్రజాప్రతి నిధులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎం పీడీఓ వెంకటేశ్వర్లు, డీటీ కౌశిక, వైస్ ఎంపీపీ విఠల్ రెడ్డి, మండల కోఆప్షన్ సభ్యులు మునావర్, ఎంపీ టీసీలు లతాగౌడ్, లావణ్య పాల్గొన్నారు.

మా భూమి మాకు ఇప్పించండి



తహసీల్దార్‌కు వినతిపత్రం అందిస్తున్న మహిళలు

నిజాంపేట(మెదక్): మా భూమి మాకు ఇప్పించండి అని మండల పరిధిలోని నస్కల్ గ్రామం బీడీ కార్మికులు శుక్రవారం తహసీ ల్దార్ సురేశ్‌కుమార్ వినతిపత్రం అందజే శారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ.. నస్కల్ గ్రామంలోని బీడీ కార్మికులు 32 ఏళ్లుగా బీడీ కాలనీల్లోనే నివాసం ఉంటు న్నాం. గ్రామానికి చెందిన కొందరు బీడీ కారి ్మకులు వారి అవసరాల నిమిత్తం వారి ప్లాట్లను అమ్ముకొన్నారని తెలిపారు. ఇం దుకు గాను మా వద్ద బైనామా, బ్యాండ్‌లు కూడా ఉన్నాయన్నారు. మాతో గొడవ పడిన వారి వద్ద ఏమైనా పత్రాలుంటే తహసీల్దా ర్‌కు చూపాలని చెప్పారు. అక్కడ నివాసం ఉంటున్న మాకు అధికారులు స్పందించి తగిన న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో లింగంగౌడ్, శ్రీనివాస్, రమేశ్, రాజయ్య, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంపై అవగాహన

తూప్రాన్: మండలంలోని మల్కాపూర్ గ్రామంలో కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసా యంపై శుక్రవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కేవీకే శాస్త్రవేత్త రవికుమార్ మాట్లాడు తూ.. జీవన ఎరువుల ప్రాముఖ్యత, భూమిలో సేం ద్రియ కర్బనం పెంపొందించడం, సేంద్రియ వ్యవ సాయంపై వివరించారు. ఈ కార్యక్రమానికి హాజ రైన జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్ మాట్లాడు తూ.. పచ్చిరొట్టె ఎరువుల ప్రాముఖ్యత, పంటల్లో అధిక దిగుబడి సాధించడానికి మెలకువలను తెలి పారు. అనంతరం జిల్లా ఉద్యాన శాఖ అధికారి నర సయ్య మాట్లాడుతూ.. డ్రిప్పు, స్ప్రింక్లర్లు, కూర గాయ నారు, సబ్సిడీపై ఉన్నాయని చెప్పారు. ఆయిల్ పామ్, ఖర్జూర పంటల ప్రాముఖ్యతను



మాట్లాడుతున్న అధికారులు

రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఏడీఏ నర్సాపూర్ సంధ్యారాణి, మండల వ్యవసాయ అధికారి గంగుమల్లు, ఎంపీటీసీ ఆంజనేయులు గౌడ్, ఏఈఓ సింధు, రచన, సంతోష్ కుమార్, గ్రామ కార్యదర్శి అరుణ, రైతులు పాల్గొన్నారు.

అంకితభావంతో పనిచేస్తేనే గుర్తింపు



ఉపాధ్యాయులతో డీఈఓ రాధాకిషన్

రామాయంపేట(మెదక్): ఉపాధ్యాయులు అంకిత భావంతో పనిచేయాలని డీఈఓ రాధాకిషన్ సూచిం చారు. చేగుంట మండలం రెడ్డిపల్లి హైస్కూల్‌లో పనిచేస్తున్న ఉపాధ్యాయుడు సరాపు ఇంద్ర సేనాచారి పదవీ విరమణ సందర్భంగా శుక్రవారం రామాయంపేటలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. అంతకుముందు డీఈఓతో పాటు కోఆర్డినేటర్ సుదర్శనమూర్తి, టీఆర్‌టీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఐరేని రవీందర్‌గౌడ్, జిల్లా అధ్య క్షుడు ప్రణీద్‌కుమార్, జిల్లా కార్యదర్శి ఐలయ్య, తపస్ రాష్ట్ర కార్యదర్శి నవాత్ సురేశ్ తదితరులు ఇంద్రసేనాచారిని సన్మానించారు.

బియ్యం లెక్క తేల్చండి

- రైస్‌మిల్ వ్యాపారి పాండురంగం ఆవేదన

నర్సాపూర్ రూరల్: నా రైస్‌మిల్ నుంచి ఎలాంటి అనుమతి పత్రాలు (ట్రాక్ షీట్)లేకుండా తీసు కెళ్లిన 350 క్వింటాళ్ల బియ్యం లెక్క తేల్చాలని మం డలంలోని రెడ్డిపల్లిలోని మహాలక్ష్మి రైస్‌మిల్ యజమాని నోముల పాండురంగం శుక్రవారం సివిల్ సప్లై అధికారులను ప్రశ్నించారు. శుక్రవారం ఈ సందర్భంగా రైస్‌మిల్ వద్ద విలేకరుల సమా వేశంలో మాట్లాడుతూ... సివిల్ సప్లై అధికారులు ఇటీవల నేను సీఎంఆర్ బియ్యాన్ని ప్రభుత్వానికి చెల్లించాల్సి ఉంటే నాపై క్రిమినల్ కేసు పెట్టి జైలుకు పంపించాలన్నారని అన్నారు. నేను బెయిల్ తీసు కొని బయటకు వచ్చేసరికి, నా రైస్‌మిల్ నుంచి అధి కారులు అనుమతులు లేకుండా 350 క్వింటాళ్ల బియ్యాన్ని అక్రమంగా వేరే రైస్‌మిల్‌కు తరలిం చారని ఆరోపించారు. అక్రమంగా నా రైస్‌మిల్ నుంచి బియ్యం తరలించినట్లు ఆధారాలు ఉన్నట్లు చెప్పారు. నా బియ్యం లెక్క తేల్చకుంటే అధికారు లతో పోరాడేందుకు సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు.

మొగి పురుగు నివారణకు చర్యలు

చిన్నశంకరంపేట(మెదక్): వరి నారుమడి ఎర్ర బడితే వెంటనే అగ్రోమిన్ రసాయన మందును పిచికారీ చేయాలని ఏఓ లక్ష్మీప్రవీణ్‌కుమార్ సూచించారు. శుక్రవారం మండలంలోని కామారం గ్రామంలో వరి నారుమడిని పరిశీలిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వరి నారు ఎర్రబడితే వెంటనే లీటర్ నీటిలో రెం డు గ్రాముల అగ్రోమిన్ రసాయనం కలిపి పిచికారీ చేయాలన్నారు. అలాగే కార్‌టాప్ హైడ్రోక్లోరైడ్ గుళికలు ఒక లీటర్ నీటిలో మూడు గ్రాములు కలిపి పిచికారీ చేయాలని సూచిం చారు. వ్యవసాయ అధికారుల సూచనలతో పం టలను కాపాడుకోవాలని కోరారు. ఈ కార్యక్ర మంలో రైతులు తదితరులు పాల్గొన్నారు.

సన్మానం



ప్రభాకర్‌ను సన్మానిస్తున్న ఎమ్మెల్యే సునీతారెడ్డి

కౌడిపల్లి(నర్సాపూర్): కౌడిపల్లిలో విధులు నిర్వహి స్తున్న పీఆర్‌ఏఈ ప్రభాకర్‌కు డిప్యూటీఈఈగా పదోన్నతి లభించింది. దీంతో మండల సమావేశం లో ఈ విషయం తెలవడంతో ఆయన్ను ఎమ్మెల్యే సునీతారెడ్డితో పాటు ఎంపీడీఓ శ్రీనివాస్, పీఆర్ డిప్యూటీఈఈ అమరేశ్వర్, బీఆర్‌ఎస్ మండలాధ్య క్షుడు రామాగౌడ్, ఎంపీపీ రాజు, జెడ్పీటీసీ కవితఅమర్‌సింగ్ తదితరులు సన్మానించి, శుభా కాంక్షలు తెలిపారు.

భూకబ్జా అరికట్టాలి



తహసీల్దార్ జ్ఞానజ్యోతికి వినతిపత్రం అందజేస్తున్న మహిళలు

వెల్దుర్తి(తూప్రాన్): వారసత్వంగా వచ్చిన ఉమ్మడి ఇళ్ల ఆస్తిని గ్రామానికి చెందిన ఓ బడా వ్యక్తి అక్రమంగా కబ్జా చేశాడంటూ మాసాయిపేట మండలం హకింపే టకు చెందిన పలువురు మహిళలు శుక్రవారం తహసీల్దార్ జ్ఞానజ్యోతికి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కోట్ల రూపాయల విలువజేసే భూమిని నలుగురు వ్యక్తులపై అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించారని ఆరోపించారు. ఈ విషయమై గతంలో తాము అభ్యంతరం తెలిపినా.. అధి కారులు పట్టించుకోలేదన్నారు. అధికారులు స్పందించి మా వాటాగా వచ్చే స్థలాన్ని మాకు ఇప్పించాలని కోరారు. కార్యక్రమంలో విజయలక్ష్మి, శివకుమా రి, ఉమారాణి, నాగరాణి, లీల తదితరులు ఉన్నారు.

సంక్షిప్త వార్తలు

◆ వంట మనుషులు కావలెను

నర్సాపూర్ రూరల్: మండలంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలలో వంట చేసేందుకు వంట మనిషి కావాలని ఆ పాఠశాల స్పెషల్ ఆఫీసర్ శ్వేత శుక్ర వారం ఓ ప్రకటనలో కోరారు. దీంతో పాటు మోడల్ స్కూల్ వసతి గృహంలో వంట చేయడా నికి ఇద్దరు కావాలని తెలిపారు. ఏడో తరగతి చది వి, అనుభవమున్న వారికి కస్తూర్బాలో రూ.9500 జీతం చెల్లిస్తారని పేర్కొన్నారు. మోడల్ స్కూల్లో రూ. 6500 చెల్లిస్తారని తెలిపారు. ఆసక్తిగల అభ్య ర్థులు ఏడో తరగతి సర్టిఫికెట్లతో పాటు అనుభవ మున్న పత్రాలతో ఈ నెల 29 నుంచి జులై 2లోపు దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు.

◆ హైదరాబాద్‌కు బస్సు నడపండి

రేగోడ్(మెదక్): మండల కేంద్రం రేగోడ్ మీదుగా హైదరాబాద్ వరకు ఎక్స్‌ప్రెస్ బస్సు సర్వీస్ నడపాలని స్థానికులు శుక్రవారం కోరారు. రోజూ మధ్యాహ్నం వేళలో ఒక సర్వీసు నడిపితే తమకు సౌకర్యంగా ఉంటుందని తెలిపారు. చాలా సంవత్స రాలుగా బస్సు నడపాలని కోరినా.. అధికారులు పట్టించుకోవడం లేదని వాపోయారు.

◆ నేడు మరోమారు తైబజార్ వేలంపాట

శివ్వంపేట(నర్సాపూర్): మండల కేంద్రం శివ్వంపే టలో తైబజార్ నిర్వహణ కోసం శనివారం మరో మారు తైబజార్ వేలంపాట నిర్వహిస్తున్నట్లు పం చాయతీ కార్యదర్శి రమాదేవి తెలిపారు. ఉన్నతాధి కారుల ఆదేశాలతో శనివారం ఉదయం 11:30 పం చాయతీ కార్యాలయం వద్ద రెండోసారి తైబజార్ నిర్వహణ కోసం వేలంపాట నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

◆ డీఈఓ దిష్టిబొమ్మ దహనం

రామాయంపేట(మెదక్): ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కరువయ్యాయని ఆరోపిస్తూ శుక్ర వారం ఏబీవీపీ కార్యకర్తలు రామాయంపేటలో జిల్లా విద్యాశాఖ అధికారి దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ప్రశాంత్ మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశా లల్లో కనీస వసతులు సైతం కరువై విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు. ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకొని అన్ని విద్యా సంస్థల్లో వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. సంఘం ప్రతినిధులు సంపత్, భాను, అఖిల్, అక్ష య్, తదితరులు పాల్గొన్నారు.

మెదక్‌లో..

మెదక్‌జోన్: ప్రైవేట్ పాఠశాలల దోపిడిని అడ్డుకో వాలని డీఈఓకు ఫిర్యాదు చేశారు. అయినా ఆయన పట్టించుకోవటంలేదని, ఏబీవీపీ ఆధ్వర్యంలో శుక్ర వారం డీఈఓ దిష్టిబొమ్మను దహనం చేసేందుకు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఉదయ్ మాట్లాడారు. ఏబీవీపీ నాయకులు విజ్ఞాన్, నిఖిల్, కార్తికేయ, తదితరులు పాల్గొన్నారు.

◆ ఎంపీ ఎన్నికల్లో బీజేపీకి పరోక్ష మద్దతు

రామాయంపేట(మెదక్): బీఆర్‌ఎస్ నాయకులు ఎంపీ ఎన్నికల్లో బీజేపీకి పరోక్ష మద్దతు పలికారని టీపీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి రామచందర్‌గౌడ్, సేవాదళ్ నియోజకవర్గ కన్వీనర్ జహీరుద్దీన్, కోనాపూర్ సహకార సంఘం డైరెక్టర్ సిద్ధరాంలు, పార్టీ ఎస్టీ సెల్ ప్రతినిధి తారానాయక్ ఆరోపిం చారు. వారు శుక్రవారం మాట్లాడుతూ.. తెలంగాణ ప్రజలను మోసగించిన బీఆర్‌ఎస్‌కు ప్రజలు తగిన బుద్ధి చెప్పారని పేర్కొన్నారు. సమావేశంలో పార్టీ నాయకులు పాల్గొన్నారు.

◆ రహదారి నిబంధనలు పాటించాలి

పెద్దశంకరంపేట(మెదక్): ప్రతీ ఒక్కరు రహదారి నిబంధన తప్పకుండా పాటించాలని అల్లాదుర్గం సీఐ రేణుకారెడ్డి అన్నారు. శుక్రవారం సరైన ధ్రువ పత్రాలు లేని 26 వాహనాలను సీజ్ చేసి, పోలీస్ స్టేషన్ తరలించారు. కార్యక్రమంలో ఎస్‌ఐ శంకర్ పోలీస్ సిబ్బంది ఉన్నారు.

◆ తిరుగులేని సంస్థ భారతిసిమెంట్



చేగుంట(తూప్రాన్): సిమెంట్ వ్యాపారంలో తిరు గులేని సంస్థగా భారతి సిమెంట్ నిలిచిందని సంస్థ సీనియర్ టెక్నికల్ సర్వీసెస్ శ్రీకాంత్ తెలిపారు. చేగుంటలో శుక్రవారం రాత్రి తాపీ మేస్త్రీలకు రామ లింగేశ్వర ఆర్‌కే ట్రేడర్స్ ఆధ్వర్యంలో లక్ష రూపా యల ప్రమాదబీమా పత్రాలు అందించారు. కార్య క్రమంలో చీఫ్ మార్కెటింగ్ మేనేజర్ సతీష్‌కు మార్, మార్కెటింగ్ సీనియర్ ఆఫీసర్ రాజు, టెక్ని కల్ సర్వీస్ ఆఫీసర్ ప్రశాంత్ డీలర్‌లింగమూర్తి, కుమార్‌గౌడ్ తాపీ మేస్త్రీలు పాల్గొన్నారు.